


# నవభూమి నల్లగొండ

అనుబంధం

14 ఏప్రిల్,2025 సోమవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in

## అఖిల భారత కిసాన్ సభ 30వ జాతీయ మహాసభలను

# విజయవంతం చేయాలి

◆ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి పశ్య పద్మ



**మిర్యాలగూడ ఏప్రిల్ 13:-** అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలు తమిళనాడు రాష్ట్రం నాగ పట్టణంలో ఏప్రిల్ 15, 16, 17న జరుగుతున్నాయనీ విజయవంతం చేయాలని రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి పశ్య పద్మ కోరారు. అఖిల భారత కిసాన్ సభ జాత మిర్యాలగూడ చేరుకున్న సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11న లక్నోలో స్థాపించబడిన నాటి నుంచి నేటి వరకు రైతాంగం ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా ఉద్యమిస్తూ పోరాడుతున్న అతిపెద్ద అఖిల భారత కిసాన్ సభ దేశ స్వాతంత్ర్య సాధనకు, పోరాటంలో భూమికోసం ,భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, పశ్చిమబెంగాల్, కేరళ రాష్ట్రంలో రైతాంగ ఉద్యమంలో అనేక రాష్ట్రాలలో రైతాంగ సమస్యలపై జరిగిన ఉద్యమాలలో పోరాటాలలో రైతులకు నాయకత్వం వహించిందన్నారు. అఖిల భారత కిసాన్ సభ దున్నేవాడికే భూమి కావాలని, రక్షిత కౌలు దారుల చట్టం కోసం పోరాడి సాధించిందన్నారు. భూ సంస్కరణలు, భూ సేకరణ 2013 చట్టం, ఆహార భద్రత చట్టం, గ్రామీణ ఉపాధి హామీ పథకం, పంటలకు మద్దతు ధరలు సాధించటంలో జరిగిన పోరాటాలలో అగ్రగామి పాత్రను అఖిలభారత కిసాన్ సభ నిర్వర్తించిందన్నారు. ఇటీవల బీజేపీ, ఎన్డీఏ పాలకులు తెచ్చిన మూడు రైతు వ్యతిరేక కేంద్ర చట్టాలను రద్దు చేయాలని సాగిన చారిత్రాత్మక ఉద్యమంలో అఖిల భారత కిసాన్ సభ కీలకమైన పాత్రను నిర్వర్తించిందన్నారు.పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం కావాలని, రుణమాఫీ చట్టం చేయాలని, పంటల బీమా పథకాన్ని రైతులకు అనుకూలంగా సవరించి అమలు చేయాలని డిమాండ్లపై దేశవ్యాపితంగా అన్ని రాష్ట్రాలలో రైతులను సమీకరించుకొని పోరాడుతుందన్నారు. కౌలు రైతులు, మహిళ, పాల రైతులు, పంటల వారీగా రైతులను ఏకం, సంఘటితం చేసి రైతుల హక్కుల పరిరక్షణకు, ప్రజల ఆహార భద్రతకు నిరంతరం పోరాడుతున్న అఖిల భారత కిసాన్ సభ 30వ మహాసభలను నాగపట్నంలో నిర్వహించుకుంటున్న సందర్భంగా రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో జాత నిర్వహిస్తున్నామన్నారు.దేశ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అఖిల భారత కిసాన్ సభ 30వ జాతీయ మహాసభలు వేదిక కానున్నాయన్నారు. మహాసభలో చర్చల అనంతరం తీసుకుపోయే భవిష్యత్తు కార్యచరణ దేశ రైతాంగానికి మార్గదర్శకం కానున్నదన్నారు. మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా కోరారు. రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ, ఉపాధ్యక్షులు ప్రభులింగం, సహాయ కార్యదర్శి సంధ్య, కోశాధికారి నరేంద్ర ప్రసాద్, సంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విష్ణువర్ధన్ రెడ్డి, స్వరూప, మేడ్చల్ జిల్లా కార్యదర్శి నిమ్మల నరసింహ, సుభాన్ రెడ్డి, సుధాకర్ గౌడ్, కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య సిపిఐ మండల కార్యదర్శి ఎండి.సయీద్, డి లింగనాయక్, జిల్లా యాదగిరి, అంజనపల్లి రామలింగం. దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న, రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు ఎర్రబోతు పద్మ, మద్దిరాల వెంకట్ రెడ్డి, డి శాంతాబాయి, దాసర్ల దుర్గమ్మ, ఎస్కే షమీం అంజమ్మ, రాములమ్మ, శ్రీనివాసరాజు, దాసు, డ్రైవర్ జమీలు పాల్గొన్నారు

# వైభవంగా హనుమాన్ విజయయాత్ర



2

## ధాన్యం కొనుగోలు చేయాలంటే...దాడి చేశారు..

# పోలీసు కేసు చేశారు

◆ న్యాయం చేయాలంటూ ◆ రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 13:-** ధాన్యం కొనుగోలు చేయాలంటూ మిల్లుకి వెళ్తే మిల్లు యాజమాన్యం దౌర్జన్యం చేసి దాడి చేశారని, సంఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు రైతులపైనే దాడి చేయడంతో శివనేని నాగరాజు తీవ్రంగా గాయపడి ప్రైవేట్ ఆస్పత్రిలో ఐసీయూలో ఉండే పరిస్థితి ఉందని దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలంటూ ఆదివారం బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాధితుడు నాగరాజు భార్య లావణ్య, సోదరుడు సైదులు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం భాదలాపురం శివారులోని సూర్యతేజ రైస్ మిల్లులో తమ బంధువుల ధాన్యం విక్రయించేందుకు శనివారం శివనేని నాగరాజు, సైదులు మరికొంతమంది రైతులు మిల్లు వద్దకు వెళ్లగా దాన్యం కొనమంటూ తెలిపారని ఎందుకు కొనరని అడిగినందుకు మిల్లు యజమానులు రంగనాథ్, విజయసాయిరెడ్డి, మిల్లు గుమస్తాలు, అందులో పని చేసేవారు మూకుమ్మడిగా ఎగబడి దాడికి పాల్పడ్డారని తెలిపారు. కొద్ది సేపటికే అక్కడికి చేరుకున్న రూరల్ పోలీసులు తాము చెప్పేది వినకుండా తమను నిర్బంధించే ప్రయత్నం తోపాటు దాడి చేయడంతో శివనేని నాగరాజు గాయాలతో తీవ్ర అస్వస్థకు గురయ్యాడని తెలిపారు. గమనించిన బంధువులు హుటాహుటిన అతన్ని మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. అతని పరిస్థితి విషమంగా ఉండటంతో ఐసీయూ లో చికిత్స అందిస్తున్నట్లు బాధిత బంధువులు తెలిపారు. దీంతో ఆదివారం బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున రూరల్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని తమకు న్యాయం చేయాలంటూ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. గేటు ఎదుట బైఠాయించి నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న రూరల్, ఒన్ టౌన్ సిఐలు పిఎన్డి ప్రసాద్, మోతిరామ్ లు ఆందోళనకారులతో మాట్లాడి సిసి ఫుటేజీ పరిశీలించి, పూర్తి విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# ఆర్థికలావాదేవీనా...వివాహేతర సంబంధమా?





2

నవభూమి


# కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్‌లో చేరిక



**గరిడేపల్లి-నవభూమి:** పొనుగోడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ-2 మేళ్లచెరువు వెంకటరమణ కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి మాజీ మంత్రి వర్యులు సూర్యాపేట ఏమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి గారి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు..ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి,రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు మాశెట్టి శ్రీహరి, అధికార ప్రతినిధి రామ్ సైదులు,రామచంద్రాపురం మాజీ సర్పంచ్ బొలిశెట్టి సుధీర్,నియోజకవర్గ యూత్ నాయకులు అనంతు కర్ణాకర్ గౌడ్,అనంతు తరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ కార్యక్రమం



**కోదాడ ఏప్రిల్ 13 (నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా పొట్ట శ్రీనివాస్ జ్ఞాపకార్థంగా కాసాని సత్యం స్నేహితుల ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా స్నేహితుడు పొట్ట శ్రీనివాస్ మా మధ్య లేకపోయినా ఆయన జ్ఞాపకార్థంగా ఇంకా అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాసాని సత్యం, అంచూరి చెన్నారెడ్డి, కొత్తపల్లి ఉపేందర్, వట్టే వీరబాబు, నర్సిరెడ్డి, మౌలానా, బల్గూరి హుస్సేన్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన దేవాలయ నిర్మాణ కమిటీ ఎన్నిక

## నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చేరాల లింగయ్య



**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 13** భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ఈదమ్మ దేవి, వడియాలు సీతాలు దేవి దేవాలయాల నిర్మాణ కమిటీని ఆదివారం రజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు చేరాల నరసింహ, గౌరవ అధ్యక్షుడు ఇబ్రహీంపట్నం అంజయ్య ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా చేరాల లింగయ్య, ఉపాధ్యక్షునిగా చేరాల భీమరాజు, రామచర్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా సైదుగాని లింగస్వామి, సహాయ కార్యదర్శిగా చేరాల కిరణ్, చేరాల మహేందర్, కోశాధికారిగా గోరుగంటి నరసింహ, గౌరవ సలహాదారులుగా చేరాల ప్రకాష్, ఇబ్రహీంపట్నం రమేష్, సభ్యులుగా రామచర్ల పెద్ద పాండు, సైదుగాని శ్రీకాంత్, చేరాల ప్రేమ్ కుమార్, గోరుగంటి సంజీవ, బండిరాల అశోక్, గోరుగంటి శివ, చేరాల నిఖిల్, చేరాలా శ్రీకాంత్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చేరాల లింగస్వామి, సైదుగాని సత్యనారాయణ, గోరుగంటి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమాన్ విజయయాత్ర



**భువనగిరి-నవభూమి:** హనుమాన్ విజయయాత్ర శనివారం భువనగిరి లో వైభవంగా సాగింది. విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో జరిగిన యాత్రలో కాషాయ జెండాలు ప్రదర్శిస్తూ జై శ్రీరామ్, జై హనుమాన్, భారత్ మాతాకీ జై నినాదాలతో డీజే పాటలకు నృత్యాలు చేస్తూ హనుమాన్ భక్తులు హోరెత్తించారు. అడుగడుగునా పలు సంఘాలు, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో విజయయాత్రకు స్వాగతం పలుకుతూ మజ్జిగ, నీరు, పులహోర ప్యాకెట్లు అందజేశారు. కాషాయ జెండాలు, తోరణాలు, ఫ్లెక్సీల అలంకరణలు, విజయ యాత్ర జోష్‌తో జిల్లా కేంద్రంలో పండుగ సందడి నెలకొం ది. స్థానిక హెచ్‌బీకాలనీ సమీపంలో గురు నిలయంలోని పెరుమాళ్ల ఆలయంలో పూజల అనంతరం ప్రారంభమైన యాత్ర పట్టణ ప్రధాన వీధు ల గుండా సాగి అంజనాద్రి ఆలయంలో ముగిసిం ది. డీసీపీ అక్షాంశ్ యాదవ్, వీహెచ్‌పి, బజరంగ్‌దళ్ జిల్లా అధ్యక్షులు పోత్నక్ రాఘవేందర్, బింగి భరత్‌కుమార్, బీజేపీ, కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి, తంగెళ్లపల్లి రవికుమార్, మునిసిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ చైర్మన్లు, నర్ల నర్సింగరావు, మాయ దశరథ, తదతరులు పూజలు చేసి జండా ఊపి యాత్రను ప్రారంభించారు. హిందువులను ఏకం చేసే హనుమాన్ చాలీసా పారాయణం ప్రతీ శనివారం ఆలయాల్లో చేసే హనుమాన్ చాలీసా పారాయణం హిందువులను ఏకం చేస్తుందని రామకథ ప్రముఖ్ అడికే కార్తీక్ అన్నారు. భువనగిరి హనుమాన్ విజయయాత్ర బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ హిందుత్వంపై జరుగుతున్న పలు రకాల దాడులను యువత తిప్పి కొట్టాలన్నారు. దేశభద్రత, సమగ్రతకు ఏకైక మార్గం హిందువుల ఐక్యతేనన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌గౌడ్, చందా మహేందర్‌గుప్తా, వీహెచ్‌పి జిల్లా వర్కిం గ్ ప్రెసిడెంట్ పోలా శ్రీనివాసగుప్తా, కార్యదర్శి సుక్కల శ్రీశైలంయాదవ్, కోశాధికారి చామ రవీందర్, పట్టణ అధ్యక్షుడు కే సహదేవ్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ సాల్వేరు వేణు, సామాజిక సమరసత జిల్లా కన్వీనర్ కేమోజు మల్లిఖార్జునచారి, సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు డీఎన్ చారి, భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రత్నపురం శ్రీశైలం, నీలం రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థికలావాదేవీనా...

# వివాహేతర సంబంధమా?

**నల్లగొండ-నవభూమి:** జిల్లా కేంద్రమైన నల్లగొండ పట్టణంలో శుక్రవారం రాత్రి జరిగిన కలర్ ల్యాబ్ యజమాని గద్దపాటి సురేష్(37) హత్య ఆర్థిక లావాదేవీలతోనా, వివాహేతర సంబంధం అనే కోణంలో పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు సాగిస్తున్నారు. వివరాల్లోకి వెళితే నల్లగొండ పట్టణంలోని టూటౌన పోలీసస్టేషన సమీపంలో రామగిరిలోని గీతాంజలి అపార్ట్‌మెంట్‌లో సురేష్ ఓ మడిగెను అద్దెకు తీసుకొని మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్‌ను నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి 10.45గంటల ప్రాంతంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి అర్జెంట్‌గా అవసరం ఉన్నాయి ఫొటోలు ప్రింట్ వేయాలన్నారు. అయితే సురేష్ సయయం అయిపోయింది వర్కర్లు లేరని చెప్పినప్పటికీ వినకుండా అత్యవసరం ఉన్నాయని చెప్పడంతో సురేష్ మిషన వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో దుండగుల్లో ఒకరు సురేషతో ఫొటోలు ఎంత ఫ్రేమ్‌లు ఎంత అని మాటల్లో పెట్టాడు. సురేష్ ఫొటోలు ప్రింట్ చేసే సమయంలో ఇదే అదునుగా భావించిన దుండగులు ఒక్కసారిగా వేట కొడవళ్లతో అతడిపై విచక్షణ రహితంగా దాడికి దిగారు. గుండెలో పొడవంతో పాటు మెడపై నరికారు. దీంతో సురేష్ అక్కడికక్కడే ఒరిగి ప్రాణాలు విడిచాడు. హత్యకు పాల్పడిన సమయంలో దుండగులు మాస్కులు ధరించినట్లు సమాచారం. దాడి సమాచారం తెలిసిన వెంటనే డీఎస్పీ శివరాంరెడ్డి, ఎస్ఐ సైదులు హుటాహుటీన వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు. పోలీసులు రామగిరిలోని వివిధ ప్రాంతాలల్లో ఉన్న సీసీ పుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిసింది.పక్కా పథకం ప్రకారం హత్య పక్కా పథకం ప్రకారమే గద్దపాటి సురేష్ హత్య జరిగినట్టు సమాచారం. దుండగులు సురేషను చంపడానికి కొన్నిరోజుల నుంచే పక్కా ప్రణాళికలతో ఉండటంతో పాటు పలుమార్లు రెక్కీ కూడా నిర్వహించినట్లు తెలుస్తోంది. పథకం ప్రకారం ముందుగా కలర్ ల్యాబ్ సీసీ కెమెరాలకు సంబం?ధించిన కేబుల్ కట్ చేసినట్లు తెలిసింది. రాత్రి సమయం కావడం, చుట్టు ప్రక్కల షాపులు బంద్ కావడం, ఇదే సమయంలో సురేష్ ఒక్కరే ల్యాబ్‌లో ఉండటంతో, అదే అదునుగా దాడి చేసి హత్య చేశారు. ఇక సురేష్ మిర్యాలగూడ, చిట్యాలలో ఉన్న కలర్ ల్యాబ్‌లలో కూడా వాటాదారుడిగా ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆర్థికలావాదేవీలతోనా, ఏవైనా వివాహేతర సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. రాత్రి సమయంలో చుట్టుప్రక్కల షాపులు మూసి వేయడంతో పాటు సురేష్ ఒక్కడే షాపులో ఉన్నాడని దుండగులకు ఎవరు సమాచారం ఇచ్చారు. పాతకక్షలు ఏవైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. దుండగులు సురేషను హత్య చేసిన అనంతరం టూవీలర్‌పై పారిపోయి రైల్వేస్టేషన సమీపంలో వాహనాన్ని వదిలి రైలులో వెళ్లిపోయినట్లు కూడా చర్చ సాగుతోంది. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత చంద్రపవార్ ఆదేశాలతో నాలుగు బృందాలు నిందితుల కోసం గాలింపులు చేస్తున్నట్లు తెలిసింది.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### 25 సంవత్సరాల కలిసిన పూర్వ విద్యార్థులు



**కోదాడ ఏప్రిల్ 13 (నవభూమి ప్రతినిధి)**మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ లో 1999- 2000 బ్యాచ్ 25 సంవత్సరాల తర్వాత తమ గత స్మృతులను నెమరు వేసుకునుటకు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు.ఎక్కడెక్కడో వివిధ రంగాలలో వివిధ హోదాలలో స్థిరపడిన విద్యార్థులంతా ఒక గ్రూపుగా ఏర్పడి తమ చదువుకున్న పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని అప్పటి తమకు బోధించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి వారి చేత మరల పాఠాలు బోధించుకున్నట్లు క్లాస్ రూమ్ లో చేసిన విద్యార్థులు మధురస్మృతులను గుర్తుచేసుకొని ఆనందించారు..తమను క్రమశిక్షణలో పెట్టడానికి తమ విద్యార్థులు దండించిన విధానాన్ని సమాజానికి సేవ చేసే విషయంలో వాళ్ళు ఇచ్చిన స్ఫూర్తిని ఇప్పటికీ నాయకుడిగా వివిధ హోదాలలో ఉన్న వ్యక్తులుగా వాటిని నెరవేరుస్తున్నట్లు గుర్తు చేసుకుంటూ సాగిన ఈ కార్యక్రమం కొన్ని సరదా ఆటలతో ఉత్సాహాన్ని నింపింది..అలాగే కార్యక్రమంలో విద్యార్థులంతా తమ ఉపాధ్యాయులను సత్కరించి పాదాభివందనం చేశారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషాచారి, వీరయ్య , సత్యం , మధుసూదన్ రావు , శ్రీనివాసరావు , సుబ్బారెడ్డి ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## పాండురంగ స్వామి భజన మండల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

### చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ కౌన్సిలర్ భోగభానుమతి విష్ణు

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 13** పురపాలక కేంద్రంలో ఆదివారం పాండురంగ స్వామి భజన మండలి ఆధ్వర్యంలో చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కౌన్సిలర్ భోగభానుమతి విష్ణు హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ పాండురంగ స్వామి భజన మండలి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కాకుండా కార్యక్రమాలు విరిగా పాల్గొనడం గొప్ప విషయమని వారు అన్నారు ఎన్నో ఏళ్లుగా పట్టణ ప్రజలు ఎండాకాలంలో దాహార్తికిర్చడానికి తమ వంతు సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం అర్షణీ అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చక్రాల నరసింహ మాట్లాడుతూ ఈ చలివేంద్ర శాశ్వతదాతలు గుత్తికొండ పెంటయ్య, గుజ్జ సత్యనారాయణ వారి ఆర్థిక సౌజన్యంతో నిర్వహిస్తున్నామని మరి రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కండేయ స్వామి దేవాలయ అధ్యక్షులు సీత సత్యనారాయణ, భజన మండలి ఉపాధ్యక్షులు భారత వెంకటేష్ , ప్రధానకార్యదర్శి పుప్పాల నాగేశ్వర్ , సహాయ కార్యదర్శి దోర్నాల శ్రీనాద్, ,బోనగిరి యాదగిరి, భారత బాలయ్య,భారత గిరివాసు,గురం కృష్ణ,ఆడెపు బాలకృష్ణ సహకార సంఘం మేనేజర్ రుద్ర ఆంజనేయులు,ఆడెపు శ్రీనివాస్ భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.




## జలియన్ వాలా బాగ్ దురాగతాన్ని స్మరించుకుంటూ ఎంసిపిఐయు ప్రతిజ్ఞ




**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 13:-** రౌలత్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ(సిసిసి), ఎంసిపిఐయు ఆర్ఎంపిఐ కేంద్ర కమిటీ పిలుపుమేరకు జలియన్ వాల బాగ్ దురాంతానికి వ్యతిరేకంగా ఎంసిపిఐయు నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో అమరవీరులను స్మరించుకుంటూ అంబేద్కర్ విగ్రహం ఆదివారం ముందు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మట్టయ్య, జిల్లా కార్యదర్శి సైదమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ 1919 ఏప్రిల్ 13న రావుల చట్టాన్ని వ్యతిరేకిస్తూ దేశ స్వాతంత్ర ఉద్యమ కార్యకర్తల సైఫుద్దీన్, సత్యపాల్ అరెస్టులను నిరసిస్తూ నాటి బ్రిటిష్ ఇండియా పంజాబ్ రాష్ట్ర అమృత్సర్ జలియన్ వాల బాగ్ లో సమావేశమైన ప్రజలపై బ్రిటిష్ సైన్యం ప్రజలను చుట్టుముట్టి గేట్లను మూసివేసి డయ్యర్ తన దళాలతో నిరాయుధులైన ప్రజలపై విచ్చలవిడిగా తమ దగ్గర ఉన్న మందు గుండ్లు సామాగ్రి అయిపోయేంతవరకు కాల్పులు జరిపి 379 నుండి 1,500 మంది వరకు ప్రజలు చని పోయినట్లు నాటి సమాచారం అన్నారు. ఆనాటి నియంతృత్వ పద్ధతులకు మద్దతుగా నేటి కేంద్ర పాలకులు అనుసరిస్తున్న లాసిస్టు పోకడలను వ్యతిరేకిస్తూ దేశ భక్తి గీత కార్పొరేట్ వ్యతిరేక నియంతృత్వ వ్యతిరేక ప్రజాస్వామ్య పరిరక్షణ భారత రాజ్యాంగ రక్షణ ప్రతిజ్ఞ దినంగా ఏప్రిల్ 13న జలియన్ వాలా బాగ్ అమరవీరుల సంస్కరణ దినంగా కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ పిలుపులో భాగంగా ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు నల్గొండ జిల్లా నాయకులు మచ్చ సైదులు, భరత్, కిరణ్, ముత్తయ్య, జ్యోతి, రవి, ఇమ్మానియేల్, మౌనిక, చరణ్, లక్కీ పాల్గొన్నారు

## జ్యోతి హాస్పిటల్స్ అధ్వర్యంలో ఉచిత గుండె, గ్యాస్ట్రో శిబిరం

**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 13-** మిర్యాలగూడ జ్యోతి హాస్పిటల్ డాక్టర్ మువ్వా రామారావు ఆధ్వర్యంలో దామరచర్ల మండల కేంద్రం జిల్లా పరిషత్ పాఠశాలలో ఉచిత మెగా హెల్త్ గుండె, గ్యాస్ట్రో క్యాంపు నిర్వహించారు,ఇట్టి క్యాంపు నందు డాక్టర్ మువ్వా రామారావు మాట్లాడుతూ 29 సంవత్సరాల అనుభవం కల మిర్యాలగూడ జ్యోతిహాస్పిటల్ లో ఇప్పుడు గుండె మరియు గాస్ట్రో సేవలు అందిస్తున్నందుకు మేము చాలా గర్వపడుతున్నామని క్యాంపు ముఖ్య ఉద్దేశం ఉచితంగా ఆరోగ్య శ్రీ కార్డు, తెల్లరేషన్ కార్డు దాడులకు ఫ్రీగా ఆపరేషన్లు చేస్తామని, సేవలను అందరూ వినియోగించుకోవాలని ప్రతి గ్రామ గ్రామాన ఉచిత క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని అందరు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ మువ్వా శ్రీహర్ష, డాక్టర్ వెంకటేష్, సుభాష్ చంద్రబోస్, ఫిరోజ్, ఖాసిం, ఆసిఫ్, కాజా పాల్గొన్నారు





## శ్రామికవర్గ రాజ్యస్థాపనే లక్ష్యం



**సూర్యాపేట-నవభూమి::**దేశంలో శ్రామికవర్గ రాజ్య స్థాపనే లక్ష్యంగా సీపీఎం పనిచేస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జానవెస్లీ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎన భవనలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక న్యాయపోరాటాలు బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా జ్యోతిరావుపూలే జయంతి రోజైన ఈ నెల 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు క్షేత్రస్థాయి వరకు అధ్యయన యాత్రలు చేపడుతున్నామన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నా టి నుంచి మనువాద పాలన సాగిస్తూ, కుల, మత, మహిళ, దళిత, గిరిజనుల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టిస్తోందన్నారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించినా, కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూ ములను కార్పోరేట్ శక్తులకు కట్టపెట్టేందుకు చర్యలు తీసుకుందని ఆరోపించారు. హెచసీయూ భూముల విషయంలో బీజేపీ ఎంపీల పాత్ర ఉందని ప్రచారం జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం దానిపై ఎం దుకు స్పందించడం లేదో ప్రజలకు తెలపాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, నాగారపు పాండు, ఏకలక్ష్మీ,కోట రమేష్, వెంకట్‌రెడ్డి, శ్రీకాంతవర్మ, పులుసు సత్యం, సైదు లు, హుసెన, యాదగిరి, శ్రీను, నర్సయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

## 30ఏళ్లకే బీపీ, షుగర్

**భువనగిరి-నవభూమి :** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. గతంలో 50 నుంచి 60 ఏళ్లకు వచ్చే ఈ వ్యాధులు ఇటీవలి కాలంలో 30 ఏళ్లు దాటగానే వస్తున్నాయి. రోజువారీ జీవితంలో ఆహారపు అలవాట్లకుతోడు నేటి ఆధునిక జీవనశైలి ప్రధాన కారణమని వైద్యులు చెబుతున్నారు. ఒక్కసారి బీపీ, షుగర్ వస్తే జీవితాంతం అవసరమైన మందులు వాడుతూ ఇబ్బందులు పడాల్సిందేనని, అంతేకాకుండా ఇవి అనేక కొత్త రకాల రోగాలతోపాటు గుండెపోటుకు దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న నాన కమ్యూనికేబుల్ డిసీజెస(ఎన్సీడీ) ప్రజల ఆధునిక జీవనశైలిలో మార్పులతోనే అధికమవుతున్నాయని, నేషనల్ హెల్త్ మిషన ఆందోళన వ్యక్తం చేస్తోంది. వీటి నియంత్రణకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య శాఖ ద్వారా సర్వేలు నిర్వహిస్తూ ఎనసీడీ క్లినిక్‌లను కూడా ఏర్పాటు చేసింది. 2011 జనగణన ప్రకారం జిల్లాలో 7.26 లక్షలకు పైగా జనాభా ఉంది. వీరికి నాలుగు ఎన్సీడీ క్లినిక్‌లతోపాటు ఇప్పటి వరకు 3,53,657 మందిని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్క్రీనింగ్ చేశారు. ఇందులో 58,228 మందికి రక్తపోటు (బీపీ), 28,739 మందికి షుగర్ (డయాబెటీస్) ఉన్నట్లు తేలింది. బాధితుల్లో 30నుంచి 60 ఏళ్లలోపు వారు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. 90శాతం జీవన శైలిలో మార్పులతో, 10శాతం మందికి మాత్రమే జెనెటికల్‌గా వచ్చినట్లు ప్రాథమికంగా అంచనావేశారు. బాధితులకు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరీక్షలు నిర్వహిస్తూ నెలరోజులకు సరిపడా మందులను ప్రతీనెల అందిస్తున్నామని వైద్యాధికారులు తెలిపారు.పెరుగుతున్న క్యాన్సర్ పేషెంట్లు క్యాన్సర్ రోగులశాతం కూడా జిల్లాలో క్రమంగా పెరుగుతున్నట్లు ఆరోగ్యశాఖ సర్వే ద్వారా తెలుస్తోంది. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 367 మంది క్యాన్సర్ రోగులున్నారు. వారిలో 86 మందికి ఓరల్ క్యాన్సర్, 172 మందికి బ్రెస్ట్ క్యాన్సర్, 109 మందికి సర్వైకల్ క్యాన్సర్ ఉన్నట్లు డాక్టర్లు నిర్ధారించారు. క్యాన్సర్ రోగుల కోసం భువనగిరి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ) పాలియేటివ్ వార్డులో ఒక మెడికల్ ఆఫీసర్, ఇద్దరు స్టాఫ్ నర్సులు, ఫిజియోథెరపిస్టు అందుబాటులో ఉండి రోగులకు చికిత్స అందిస్తున్నారు. వ్యాధి తీవ్రతను బట్టి జిల్లా ఆసుపత్రి నుంచి ఎంఎనజే క్యాన్సర్ ఆసుపత్రితో పాటుగా హైదరాబాద్‌లోని వివిధ హాస్పిటల్స్‌కు రెఫర్ చేస్తామని వైద్యులు తెలిపారు.శారీరక, మానసిక ఒత్తిడితోనే సమస్య నిర్ణీత సమయం 8 గంటల కంటే ఎక్కువగా పని చేస్తూ శారీరక, మానసిక ఒత్తిడికి గురి కావడం... వాకింగ్, జాగింగ్, యోగా, మెడిటేషన, వ్యాయామం చేయకపోవడంతో బీపీ, షుగర్ వస్తాయి. సరైన పోషకాహారం తీసుకోకపోవడం... చక్కర, ఉప్పు, నూనె ఎక్కువగా వాడటం....జంక్ ఫుడ్ తినడంతో బరువు పెరగడం (ఒబేసిటీ ) వల్ల కూడా ఈ వ్యాధులు వస్తున్నాయి.